నిధిమ్ డైరెక్టర్‌ను అడ్డుకున్న ఉద్యోగులు

గచ్చిబౌలి నిధిమ్‌లో డైరెక్టర్ చిన్నంరెడ్డి చాంబర్‌లో బైఠాయించి ఆందోళన చేస్తున్న నిధిమ్ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్

శేరిలింగంపల్లి, జనవరి 17: గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ అండ్ మేనేజ్‌మెంట్ (నిధిమ్) డైరెక్టర్ చిన్నంరెడ్డికి వ్యతిరేకంగా ఉద్యోగులు ఆందోళనను ఉధృతం చేశారు. బుధవారం ఉదయం నిధిమ్ డైరెక్టర్ చిన్నంరెడ్డి కారును క్యాంపస్ గేటు వద్ద నిలిపివేశారు. లోనికి రాకుండా అడ్డుకున్న నిధిమ్ అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి డౌన్ డౌన్ చిన్నం రెడ్డి అంటూ నినాదాలు చేశారు. దీంతో డైరెక్టర్ చిన్నంరెడ్డి కారు దిగి.. నడుచుకుంటూ తన చాంబర్‌లోకి వెళ్లారు. చిన్నంరెడ్డి చాంబర్‌లో బైఠాయించిన అధ్యాపకులు, ఉద్యోగులు.. గోబ్యాక్ చిన్నంరెడ్డి అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేపట్టారు. చిన్నంరెడ్డి వెంటనే విధుల నుంచి తప్పుకోవాలంటూ నినాదాలు చేశారు. గత కొద్ది రోజులుగా నిధిమ్ డైరెక్టర్ చిన్నంరెడ్డికి వ్యతిరేకంగా టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఆందోళన చేస్తున్న విషయం విదితమే. చిన్నంరెడ్డి నిధిమ్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ పలు అవకతవకలకు పాల్పడ్డారని, వెంటనే డైరెక్టర్ పదవి నుంచి తప్పించి, ఆయన హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని కోరుతూ గత కొన్ని రోజులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే.

గ్రిల్ హోటల్ నిర్వాహకుడి అరెస్టు

మల్కాజిగిరి, జనవరి 17: ఫుడ్ పాయిజనింగ్‌కు కారణమైన గ్రిల్ హౌజ్ హోటల్ నిర్వాహకుడిని అల్వాల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. లోతుకుంటలోని గ్రిల్ హౌజ్ రెస్టారెంట్‌ను తౌఫిక్ నిర్వహిస్తున్నాడు. గత శనివారం రాత్రి శావర్మ తిన్న 17 మందికి ఫుడ్ పాయిజన్ కావడంతో వాంతులు, విరోచనాలు చేసుకున్నారు. దాదాపు 17మందికి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. అందులో 13 మంది కంటోన్మెంట్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారు సుచిత్ర లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జీహెచ్‌ఎంసీ అధికారులు కూడా దర్యాప్తు చేపట్టారు. వైద్య నివేదికల ఆధారంగా బాధితులు కలుషిత ఆహారం వల్లే అస్వస్థతకు గురైనట్లు గుర్తించారు. పోలీసులు ఆ హోటల్ నిర్వాహకుడైన తౌఫిక్‌ను అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు.

పని చేస్తున్న ఇంటికే కన్నం..

96.3 తులాల బంగారం, రూ. 2.90 లక్షల నగదు స్వాధీనం

కొండాపూర్, జనవరి 17 : పని చేస్తున్న ఇంటికే కన్నం వేసి.. బంగారు నగలతో పాటు నగదును అపహరించిన ముఠాను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ బృందం సంయుక్త ఆపరేషన్‌లో అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాపూర్ డీసీపీ వినిత్ వివరాలను వెల్లడించారు. ఉస్మాన్‌నగర్ ముప్పా ఇంద్రప్రస్థ హోమ్స్ విల్లా 188లో నివాసం ఉండే ముల్కల సుజాత గతేడాది డిసెంబర్ 21న వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఢిల్లీకి వెళ్లారు. ఇదే అదనుగా భావించిన పని మనిషి, ఒడిశాకు చెందిన ప్రభాకర్ మాలిక్ (28) పథకం ప్రకారం తనతో పాటు మరో ముగ్గురు తపన్‌దాస్(32), సచ్చింద్ర దాస్ (48), రతికాంత దాస్(26)తో కలిసి ఇంట్లో దాచిన 75 తులాల బంగారు నగలతోపాటు రూ. 6.50లక్షల నగదు తీసుకొని ఉడాయించారు. ఇంట్లో దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించిన సుజాత పర్సనల్ అసిస్టెంట్ జనవరి 9న పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు జనవరి 15న ప్రభాకర్ మాలిక్‌తో పాటు మిగతా ముగ్గురిని అదుపులోకి తీసుకుని.. వారి వద్ద నుంచి 96.3తులాల బంగారు నగలు, రూ. 2.90 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి పాల్పడిన ముఠాను అరెస్టు చేయడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిని డీసీపీ అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి, మియాపూర్ ఏసీపీ నరసింహారావు, సీసీఎస్ ఏసీపీ శశాంక్‌రెడ్డి, కొల్లూరు ఎస్‌హెచ్‌ఓ రవీందర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న బంగారు నగలు, నగదును చూపుతున్న డీసీపీ వినీత్

ఫిలింనగర్‌లో హత్య.. ఇద్దరి అరెస్టు

- వివాహితను ఆరు నెలలుగా వేధిస్తున్న నిందితుడు
- లండన్ నుంచి ఇండియాకు వచ్చి బ్లాక్ మెయిల్

బంజారాహిల్స్, జనవరి 17: ప్రేమోన్మాదంతో ఓ వివాహితను పెళ్లి చేసుకుంటానంటూ వెంటపడటంతో పాటు ఆమె భర్తను కిరాతకంగా హత్య చేసిన నిందితుడు సహా అతడికి సహకరించిన మరో వ్యక్తిని ఫిలింనగర్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. జూబ్లీహిల్స్ ఏసీపీ హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని శాస్త్రిపురం ప్రాంతానికి చెందిన అద్నాన్ హుస్సేన్ (40) లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉండగా.. షేక్‌పేటలోని జైహింద్ కాలనీకి చెందిన వివాహిత (31) 2022లో సైకాలజీలో పీజీ చేసేందుకు లండన్ వెళ్లింది. అక్కడ పేయింగ్ అకామిడేషన్ కోసం చూస్తుండగా నగరానికి చెందిన అద్నాన్ హుస్సేన్ పరిచయమయ్యాడు. అతడు ఉంటున్న అపార్ట్‌మెంటులోనే షేరింగ్ రూమ్ తీసుకున్న వివాహితతో అద్నాన్‌కు స్నేహం ఏర్పడింది. నాలుగు నెలల తర్వాత ఆమె భర్త గౌస్ మొయినుద్దీన్, ముగ్గురు పిల్లలతో కలిసి లండన్‌కు వెళ్లారు. అక్కడి వాతావరణం పడకపోవడంతో వారు ఇండియాకు తిరిగి వచ్చారు. చదువు కోసం భార్య అక్కడే ఉండి.. గత ఏడాది నవంబర్‌లో తిరిగి హైదరాబాద్‌కు వచ్చింది. అక్కడున్నప్పటి నుంచే ఇద్దరం పెళ్లి చేసుకుందామని, ఇండియాకు వెళ్లి భర్తకు విడాకులు ఇచ్చిరావాలని అద్నాన్ వేధించడం మొదలుపెట్టాడు. లండన్‌లో ఉన్న సమయంలో అతడితో దిగిన ఫొటోలు చూపించి.. సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించడం ప్రారంభించాడు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, వారే ముఖ్యమని ఆమె పలుమార్లు చెప్పినా అతడు పట్టించుకోలేదు. ఇండియాకు వచ్చిన తర్వాత కూడా అతడి వేధింపులు కొనసాగడంతో గత నవంబర్‌లో బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఐపీసీ 354 (డి), 506(2)తో పాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈనెల 14వ తేదీ రాత్రి గౌస్ మొహియుద్దీన్ ఇంటికి వచ్చిన అద్నాన్.. అతడి భార్యను లాక్కొని వెళ్లేందుకు ప్రయత్నించాడు. అడ్డుకున్న గౌస్ మొహియుద్దీన్‌ను కత్తితో పొడిచి చంపేశాడు. హత్య అనంతరం మేనమామ మిర్జా ఫజల్ అలీ బేగ్ (42)ను పిలిపించుకుని అతడి బైక్‌పై పారిపోయాడు. నిందితుడు అద్నాన్‌ను మంగళవారం రాత్రి అరెస్టు చేసిన ఫిలింనగర్ పోలీసులు.. అతడు పారిపోయేందుకు సహకరించిన మేనమామ మిర్జా ఫజల్ అలీబేగ్‌ను సైతం అరెస్ట్ చేసి, బుధవారం రిమాండ్‌కు తరలించారు.

అతివేగంతో దూసుకొచ్చి..
ఇద్దరిని బలిగొని..

హయత్‌నగర్, జనవరి 17: బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటన హయత్‌నగర్ పీఎస్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గండిపల్లి సంజీవ(19), నడికూడి మనోజ్(13) కలిసి హోండా యాక్టివాపై కుంట్లూరు నుంచి పసుమాముల గ్రామానికి వెళ్తున్నారు. పసుమాముల కమాన్ వద్దకు రాగానే అతివేగంగా ఎదురుగా దూసుకొచ్చిన బొలెరో వాహనం అదుపుతప్పి హోండా యాక్టివాను ఢీ కొట్టింది. ఈ ఘటనలో యాక్టివాను నడుపుతున్న సంజీవ, వెనుకాల కూర్చున్న మనోజ్ ఎగిరి రోడ్డుపై పడ్డారు. తీవ్రంగా గాయపడ్డ మనోజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని.. గాయాలపాలైన సంజీవను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికలకు ఉచిత కరాటే శిక్షణ

కాచిగూడ, జనవరి 17: బాలికలు కరాటే నేర్చుకోవడానికి ధైర్యంగా ముందుకు రావాలని కరాటే మాస్టర్ జీఎస్. గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. జీఏఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నేటి నుంచి వారం రోజుల పాటు మహిళలు, బాలికలకు కరాటేలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆత్మరక్షణ కోసం మహిళలు తప్పనిసరిగా కరాటేను నేర్చుకోవాలని సూచించారు. ఉచిత కరాటే శిక్షణ కోసం 949411 2424లో సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319170

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదింపచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ ఆదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.నుబ్బారావు: 9703606699. NT-319310

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 7799893899. NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567. NT-313196

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open plots కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

COMM.FLAT FOR SALE

★Comm. Flat for Sale: MRR Apt., Back Side Venkatadri Theater, Dilsukhnagar, 1st Flr., 1129 Sft., Delux 2BHK, Lift, Car Parking, For Comm. use also. 9550615070. NT-319153

FLAT FOR SALE

★JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ Vedadri Towers, 2BHK Flat, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ, Nr. లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ 2BHK Flat, 980 Sft., 3rd Flr., No Lift. Ph: 9550615070. NT-314493

TO-LET

★అబిడ్స్, చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ వంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000. NT-319405

WANTED

jobs Apply Now!

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

WANTED

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు డ్రైవర్లు కావలెను. ఐదు సంవత్సరాల అనుభవం, Ameerpet చుట్టుప్రక్కల వారికి ప్రాధాన్యత. సంప్రదించవలసిన నెంబర్: 9246365655. NT-319249

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073. NT-319415-All

CHANGE OF NAME

★I, RONAK URESH DESAI, S/o. Uresh Desai, R/o. 3-3-69, 3-3-69/A&B, Flat No. 303, DMR Vrajniketan, Near SVS Hospital, Chappal Bazar, Hyd., T.S-027. Change My Daughter Name from RHEA DESAI to RHEAA DESAI. NT-313983

★I, AVINASH NARENDRA SHAH, R/o. H.No. 3-2-308/309, F.No. 201, Lilly Block, Quality Gardenia, Kachiguda, Hyd-500 027, T.S. Changed My Minor Son Name from "RISHAB to RISHAB AVINASH SHAH". NT-319341

★I, KSHITIJ, Son of Rajendra Goenka. Change My Name to KSHITIJ RAJENDRA GOENKA, Son of Rajendra Goenka. NT-319469

★I, MAMTA SARDA, W/o. Mahesh Chandra Sarda, R/o. 14-7-57, Begum Bazaar, Beside Motilal School, Nampally, Hyderabad-500 012, T.S. In My Passport My Name mentioned as MAMTA RANI SARDA and in all other Documents Name mentioned as MAMTA SARDA. Both the Names belongs to me and one only. NT-319471

★I, Y.PANDARINATH, S/o. Veeraiah Goud, R/o. 16-11-317, Flat No. G-2, Ground Floor, Turabhi's Archies Enclave, Moosarambagh, Amberpet, Malakpet Colony, Hyderabad-500 036, T.S. Changed My Name as PANDARINATH GOUD YERRA, S/o Veeraiah Goud. NT-Mahesh

★I, T.SWAPNA, W/o. S. Jayasimha Reddy, R/o. H.No. 1-59, Thota Bavi, Seven Temple, Macha Bolarum, Sec'bad-10. Hereby T.SWAPNA and T.SWAPNA REDDY both Names are one and same person. NT-Par

★I, PEDDIREDDY SHOWRAMMA, W/o. Late Kanaka Reddy, R/o. Sai Prathap Nagar, Haliya, Nalgonda Dist. Changed My Name from SHOWRILU PEDDIREDDY to PEDDIREDDY SHOWRAMMA for all purposes. NT-313984

CHANGE OF NAME

I, MUDAVATH RAMDAS, S/o. Mudavath Redya, R/o. H.No.4-49, Ramanjapur Thanda, Ramanjapur (V), Shamshabad (M), R.R. Dist. In My Passport My Wife Name wrongly mentioned as MUDAVATH MANUSHREE. Correct Name is BHUKYA BHAGYA as per Aadhaar Card.

LOST

★I, PATLOLLA AKASH REDDY, S/o. Patlolla Sangameshwar Reddy, R/o. Plot No. 111-112, Srinidhi Residency, 3rd Floor, Room No. 304, Road No. 1, Shatavahana Nagar Colony, L.B. Nagar, R.R. Dist.-500 074, T.S. I Lost My Original Educational Certificates i.e., a) SSC Marks Memo, Regd. No. 1337112691, b) Inter Marks Memo Regd. No. 1528221600, c) Degree Marks Memo St. Joseph's Degree & GP College Certificate Regd. H.T. No. 1214-15-402-025, while travelling by Bus from Dilsukhnagar to L.B. Nagar on 22-12-2023. If anybody found pls Cont: 9841511840. NT-319188

★I, PULIPAKA VIJAY PALLAVI, W/o. Peter Paul Reddy, R/o. 1-11-61, Golnaka, Alwal, Secunderabad, Medchal, Telangana-500 010. I Lost My Original Passport (W9737652) while shifting our house. If anyone finds it, please Call: 9121018425. Will be suitably awarded. NT-319248

★I, Y.V.APPA RAO, R/o. Vanasthalipuram, Hyderabad have been Lost My Original Sale Deed Documents bearing Nos. 4337/2000 and 4961/2000, both Regd. S.R.O. Pedda Amberpet at Near Shenoy Nursing Home, East Marredpally, Sec'bad on 04-01-2024. If any found, please Call: 7780344998. NT-1841

పాస్‌పోర్ట్ పోయినది

★దయల రఘు, తండ్రి: లేట్ దయల రామచంద్రయ్య, R/o. ఇం.నెం. 3-4-52, కాచిగూడ స్టేషన్ రోడ్, లింగంపల్లి, తెలంగాణ-500 027 వాసినైన నేను నెం. E1662699, DOI: 04-04-2002 ఎట్ హైదరాబాద్ కలిగిన నా పాస్‌పోర్ట్‌ను 05-11-2014న ఇల్లు మారుతుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే సంప్రదించండి. ఫోన్: 9989558141. NT-319469

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

శివారుల్లో శవాలు

- ఎక్కడో హత్య చేసి.. శివార్లలో పడేస్తున్నట్లు అనుమానాలు
- దర్యాప్తులో ఇబ్బందిపడుతున్న పోలీసులు
- మిస్టరీ వీడని పలు కేసులు

సిటీబ్యూరో, జనవరి 17 (నమస్తే తెలంగాణ): నగర శివారు ప్రాంతాల్లో గుర్తు తెలియని శవాలు బయటపడుతున్నాయి. ఎక్కడో హత్య చేసి.. శివారుల్లో పడవేస్తున్న ఘటనలే ఎక్కువగా ఉంటున్నాయి. శివారు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో గుర్తు తెలియని ఆ శవాల మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు నానా ఇబ్బంది పడుతున్నారు. వారం, పది రోజులు గడుస్తున్నా.. ఒక్క క్లూ కూడా కనిపెట్టలేక పోయారు. నిందితులు పక్కా ప్లాన్‌తోనే శవాలను కాల్చేయడం, శవాలను వదిలేసి వెళ్తున్నారు. ఈ కేసులను పరిష్కరించేందుకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో అత్యాధునిక పెట్రోలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. నిరంతరం పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో దుండగులు యథేచ్ఛగా శవాలను పడేసేందుకు శివారు ప్రాంతాలను అడ్డాగా మార్చుకున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

ఔటర్ రింగ్ రోడ్డు సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలోకి వస్తుంది. సైబరాబాద్‌లో చాలా వరకు, రాచకొండలో కొన్ని ప్రాంతాలు ఔటర్ వరకు నివాస ప్రాంతాలు విస్తరించాయి. దీంతో నిందితులు నిర్జన ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. పోలీసుల నిఘా ఉండని ప్రాంతాల కోసం వెతికి.. ముందుగా రెక్కీ నిర్వహించి.. ఆ తర్వాతనే ఆయా ప్రాంతాల్లో మృతదేహాలను పడేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీసీ కెమెరాలు, సెల్‌ఫోన్‌కు సంబంధించిన ఆధారాలు ఉంటే కేసుల చిక్కుముడి ఈజీగా విడే అవకాశం ఉన్నదని, నిందితులు ఏ ఒక్క ఆధారాన్ని కూడా వదలకపోవడంతో ఈ కేసుల మిస్టరీని ఛేదించడంలో పోలీసులు ఇబ్బంది పడుతున్నారు.

ఇటీవల వెలుగులోకి వచ్చిన ఘటనలు..

☞ **జనవరి 16:** ఒక వ్యక్తిని హత్య చేసి, చేతులు, కాళ్లు కట్టేసి గోనె సంచిలో మృతదేహాన్ని చుట్టి ఔటర్ రింగు రోడ్డుపై మూటను కింద పడేసి వెళ్లారు. దీనిపై ఆదిబట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. చేతులు, కాళ్లు కట్టేసి ఉన్నాయంటేనే.. ఎక్కడో హత్య చేసిన దుండగులు.. శవాన్ని ఇక్కడ పడేశారన్న విషయం స్పష్టమవుతోందని పోలీసులు చెబుతున్నారు.

☞ **జనవరి 16 :** బాలానగర్– గండిమైసమ్మ రోడ్డులోని మయూరి టైల్స్ కంపెనీ వద్ద రోడ్డు పక్కన గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం దుండిగల్ పోలీసులు గుర్తించారు. రోడ్డు దాటుతూ అతడు ప్రమాదానికి గురయ్యాడా..? తలకు బలమైన గాయాలు ఉండటంతో ఎవరైనా హత్య చేశారా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతుండటంతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

☞ **జనవరి 9:** ఇబ్రహీంపట్నం పోలీసుస్టేషన్ పరిధిలోని మంగళ్‌పల్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో ఒక మహిళ మృతదేహం బయటపడింది. ఆచూకీ ఇప్పటికీ లభించలేదు. ఇది హత్యా..? ఆత్మహత్యా..? అనేది నిర్ధారణ కాలేదు.

సైబరాబాద్ సీపీ ఆకస్మిక తనిఖీ

మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సీపీ అవినాశ్ మహంతి

మేడ్చల్, జనవరి 17 : మేడ్చల్ పోలీసు స్టేషన్‌ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏసీపీ వెంకట్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ నర్సింహారెడ్డి, ఎస్సైలతో మాట్లాడారు. విధుల నిర్వహణ, నమోదవుతున్న కేసులు, పరిష్కారం.. తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. దాదాపు గంట పాటు అధికారులతో మాట్లాడారు. తిరిగి వెళ్తూ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం మేడ్చల్‌లో గతేడాది ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని కూడా పరిశీలించారు.

ఒమిక్రాన్ జేఎన్-1 వైరస్‌పై.. పతంజలి పరిశోధనలు

జూబ్లీహిల్స్, జనవరి 17: ఆధునిక వైద్య శాస్త్రంలో ఆయుర్వేద మందులతో చరిత్ర సృష్టిస్తున్న పతంజలి కరోనాపై పోరాటంలో మరో అడుగు ముందుకేసింది. కరోనా చికిత్సకు కరోనిల్‌ను కనిపెట్టిన పతంజలి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తలు కరోనా కొత్త వేరియెంట్ ఒమిక్రాన్ జేఎన్-1 వైరస్‌పై పరిశోధనలు చేపట్టారు. ఈ మేరకు చైనాకు చెందిన సైనో బయోలాజికల్ ల్యాబ్ నుంచి సేకరించిన స్పైక్ ప్రొటీన్‌పై పతంజలి పరిశోధనలను ప్రారంభించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పతంజలి యోగపీఠ్ ప్రధాన కార్యదర్శి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ.. కరోనా కొత్త వేరియెంట్ ఒమిక్రాన్ జేఎన్-1 వైరస్‌పై పరిశోధనలు చేసే మొదటి సంస్థ పతంజలి కావడం గర్వకారణమన్నారు. పతంజలి రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ అనురాగ్ వర్షిణి మాట్లాడుతూ.. ఒమిక్రాన్ జేఎన్-1 వైరస్ స్పైక్ ప్రొటీన్‌పై కరోనిల్‌ను ఉపయోగించి ఇన్‌ఫెక్షన్, కంట్రోల్ ట్రయల్స్ నిర్వహించి వైరస్ నియంత్రణలో విజయం సాధిస్తామన్నారు.

జీహెచ్‌ఎంసీతో తాడోపేడో తేల్చుకుంటాం.!

- ఏడాది కాలంగా రూ.900 కోట్ల చెల్లింపులు నిలిపారు
- నేడు ఇందిరా పార్కువద్ద కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా

సిటీబ్యూరో, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ఏడాది కాలంగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారని, రూ.900 కోట్ల చెల్లింపులు నిలిచిపోవడంతో ఆర్థిక భారాన్ని మోయలేక పోతున్నామంటూ, చేసిన పనులకు డబ్బులు చెల్లించే వరకు పనులు చేపట్టబోమంటూ గడిచిన కొన్ని రోజులుగా జీహెచ్‌ఎంసీ కాంట్రాక్టర్లు జోనల్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తున్నారు. కాంట్రాక్టర్లు చే